## కథ

## మోర్తల ప్రభాకర్‌రెడ్డి

# ఒన్ ఈజ్ ఈక్వల్ టు = టు!

అబ్బునాధం ఆఫీసర్‌గా చార్జ్ తీసుకోగానే స్టాఫ్ యావత్తు గుండెలు బాదుకున్నారు. పబ్లిక్ టాయ్‌లెట్‌ని కళ్ళకన్నా ముక్కు ముందు పసిగట్టినట్టు, అతను రాకముందే అతనెంత వెధవో ఆఫీసంతా గుప్పుమంది.

కుర్చీలో సగం కూర్చోగానే స్టాఫ్ మీటింగ్ అన్నాడు. ఉన్న పదిమందికీ, గంటన్నరపాటు, తను చెప్పింది చేస్తే తనేం చెయ్యడో, చెప్పినా చెయ్యకపోతే తనేం చేస్తాడో 'త్రీ డీ' ఎఫెక్ట్‌తో ఐమ్యాక్స్‌రేంజ్‌లో సినిమా చూపించాడు.

మర్యాదగా చెప్పగానే మారిపోవడానికి వాళ్ళేమయినా మహాత్ములా? గవర్న'మెంటల్' ఉద్యోగులు.

ప్రతి ఆఫీసులో ఒక్క విషయంలో మాత్రం భిన్నత్వంలో ఏకత్వం...ప్రపంచం యావత్తు గర్వించే ఐకమత్యం కనిపిస్తుంది. అదేనండి..ఆఫీసుకి ఎప్పుడొచ్చినా, సాయంత్రం ఐదవగానే వెళ్ళిపోయే విషయంలో...

ఎప్పటిలాగే ముప్పావుగంట లేట్‌గా వచ్చి, అటెండెన్స్ రిజిస్టర్ కనిపించకపోవడంతో గతుక్కుమని, కాస్త బిడియంగా, మరెంతో అయిష్టంగా ఆఫీసరు గదిలోకి అడుగుపెట్టాడు సూపర్నెంట్ తంగవేలు. అబ్బునాధం స్టయిలే వేరు కదా. అందుకని గబుక్కున తన కుర్చీలోంచి లేచి, "నమస్కారం తంగవేలుగారూ! రండి ఇలా కూర్చోండి. స్కూటర్ ట్రబులో, ట్రాఫిక్ జామో తమరి ఆలస్యానికి కారణమనుకుంటాను. పాపం! బాగా అలిసిపోయి వొచ్చినట్టున్నారు..ఎ.సి. వెయ్యమంటారా" వినయంగా అన్నాడు.

"అది కాదు సార్...ఇవ్వాళ అనుకోకుండా" నంగిగా అంటున్న తంగవేలు వైపు కంపరంగా చూస్తూ "ఆ..ఏంటీ? అనుకోకుండా అనుకున్నంతా అయ్యింది అవునా? ఛీ! నిన్నూ... నిన్నూ..స్కౌండ్రల్..రాస్కెల్.. అన్నా తప్పులేదు. కనీసం యూజ్‌లెస్ ఫెలో అనయినా అనాలని ఉంది. కానీ ఏం చేస్తాం?" అంటూ ఛైర్‌లో కూలబడి, గ్లాసుడు నీళ్ళు గడగడా తాగాడు అబ్బునాధం.

ఆఫీసర్ తనని తిట్టినట్టా? లేనట్టా? అర్ధంకాక తంగవేలు తలపట్టుకున్నాడు.

పది నిమిషాలపాటు ఫైర్ ఇంజన్ గంటలా ఆఫీస్ బెల్ అదే పనిగా అబ్బునాధం కొట్టగా, తాగుతున్న 'జాడీ బీడీ' గబుక్కున ఆర్పేసి కంగారుగా లోపలికి పరిగెత్తాడు ఆగమయ్య. ఆపైన "పిలిచారా సార్.." అంటూ, బీడీ కంపు, పక్షపాతం లేకుండా ఆ రూంలో అడుగుపెడుతున్న సమయానికి చిరాకంతా వెనక్కితోసి 'భక్త కుచేలుడి'లా పెట్టాడు మొహం.

"సార్..పిలిచారట" అంటూ కిందపడ్డ పది నోటుని తీసేవాడిలా మోకాళ్ళదాకా వొంగిపోయాడు లింగడు.

"ఎవరండి మీరు?" లింగమూర్తిగారిని రమ్మంటే మీరొచ్చారు" కంగారుగా అన్నాడు అబ్బునాధం.

"హీ..హీ..హీ..నేనే సార్..లింగమూర్తిని" అంటూ మొహాన్ని ఒరిజినల్ పొజిషన్‌లోకి తీసుకొస్తూ, కాస్త నిటారుగా నిలబడ్డాడు లింగమూర్తి.

"ఈ ఒళ్ళువంచే ట్యాలెంట్‌లో పదోవంతు పనిలో చూపిస్తే అందరికీ మేలు జరుగుతుంది. లేకపోతే మరీ ముఖ్యంగా నీకు కీడు జరుగుతుంది..నోట్ ఫైలు రాయడం ఇలాగేనా? అన్నీ బండ బూతులు..ట్రాష్! 'నోట్లు' తీసుకుని ఫైలు పుటప్ చేయడంలో వున్న యింట్రెస్ట్..నోట్‌ఫైల్ రాయడంలో చూపిస్తే సంతోషిస్తాను. సరిగ్గా పుటప్ చెయ్" విసురుగా ఫైలు లింగమూర్తి మీదికి విసిరాడు అబ్బునాధం.

సోలార్ సెయిల్ విచ్చుకోని రాకెట్‌లా అదొచ్చి కూడా వెదజల్లాడు. ఓ నిముషం ఆగమయ్యని తీక్షణంగా చూస్తూ "ఒరేయ్ ఆగమయ్యా..అర్జెంటుగా నువ్వు రెండు పనులు చేయ్యాలా" అన్నాడు.

అబ్బునాధానికి ప్రేమ ఎక్కువైనా, మూడ్ ఆఫ్ అయినా బూతులు తిట్టగలడని విని ఉన్నందువల్ల, తనకి అంత 'గౌరవం' ఇవ్వనందుకు సంతోషించి, "ఆ రెండూ ఏంటి అయ్యగారూ" అన్నాడు ఆగమయ్య, బాదం హల్వా అంత తియ్యగా..మెత్తగా.

"మొదటిది - బెల్ కొట్టగానే తగలడం..రెండోది ఆ బీడీ కంపు మూలాన నాకు క్యాన్సర్ రాకుండా కాపాడడం. నాకీ రెండు వరాలూ ఇస్తావా?" దీనంగా అన్నాడు అబ్బునాధం. ఆగమయ్య సిగ్గులాంటిదేదో కాస్త పడి "అయ్యగారూ పరాసికాలు" అనబోయి సింహంలా మారిన అబ్బునాధం మొహాన్ని చూసి గతుక్కుమన్నాడు.

"పరాసికాలా..నీ పాడా..చెప్పింది చెయ్యరా కంపు నాయాల! ఫో! ఆ లింగంగాడ్ని రమ్మను" కోపంగా అరిచాడు.

"రమ్మన్నడు" ముక్తసరిగా అన్నాడు ఆగమయ్య ఇంకా మొహం మాడ్చుకునే.

"రమ్మంటడు..విస్కీ అంటాడు..ఆ గబ్బునాధం గాడు!" అంటూనే లింగంగాడు అని పిలిపించుకున్న లింగమూర్తి బరువుగా కదిలాడు. ఆఫీసర్ గదిలోకి లింగమూర్తి కుడికన్ను కింద మాయని మచ్చని మిగిల్చింది. 'ఏరుకునే' కళలో డిప్లొమా చేసి ఉండటం వల్ల ఎంతో నేర్పుగా క్షణాల్లో చెల్లాచెదురుగా కిందపడిన కాగితాల్ని ఏరి ఫైల్లో సర్దాడు. తర్వాత ఆఫీసర్ తనతో అద్భుతమైన జోకేదో షేర్ చేసుకున్నట్టు, చెవుల్దాకా నవ్వుతూ బైటికొచ్చాడు. ఆఫీసులో అతిగా నవ్వే మగాళ్ళని, అదే పనిగా ఏడ్చే ఆడాళ్ళని ఛస్తే నమ్మకూడదు. తరచి చూస్తే వాళ్ళ బ్యాక్‌గ్రౌండ్‌లో ఇలాంటి విషాదాలే సామాన్యంగా కనిపిస్తాయి. చాటుగా కళ్ళు తుడుచుకుని, అబ్బునాధాన్ని అరవై భాషల్లో ఆరువేల బూతులు తిట్టి, ఆపైన రకరకాలుగా శపించాడు లింగమూర్తి.

లంచ్‌టైంలో అబ్బునాధానికి అతని అక్క దగ్గర్నుంచి ఫోన్ వచ్చింది "నాకు తెలుసురా..చిన్నప్పట్నుంచి విజయ మా ఇంటి కోడలే అనుకున్నాం. నాకే అభ్యంతరం లేదు. మీ బావగారే...మేనరికం వొద్దని..మంచిది కాదని సందేహిస్తున్నార్రా.." అంది.

"ఎలాగైనా నువ్వే బావకి నచ్చచెప్పి ఒప్పించాలక్కయ్యా..ఇప్పుడు కుదరదంటే విజయ ఏ అఘాయిత్యం చేస్తుందో..ఏమో..ప్లీజ్ అక్కయ్యా" దీనంగా అన్నాడు అబ్బునాధం. ఓ క్షణం నిశ్శబ్దం తర్వాత అవతలివైపునుంచి ఆమె "రేయ్..నువ్వు బాధపడనంటే ఒక్క మాట..నిజానికి మీ బావగారికి పెద్దకట్నం వచ్చే సంబంధం చేసుకోవాలనుందిరా.. దిగులుపడొద్దు. నా

ప్రయత్నం నేను చేస్తాను"

అబ్బునాథం మూడ్ దాంతో మరింత పాడైంది. ఆగమయ్యని పిలిచి "ఆ శ్రీలక్ష్మిని తగలడమను" అని ఉరిమాడు.

ఐదు నిమిషాల తర్వాత శ్రీలక్ష్మి హైహీల్స్..టక టకలాడిస్తూ నడుం కింద భాగాన్ని డ్యాన్సర్‌లా రిథమిక్‌గా ఊపుకుంటూ రంగప్రవేశం చేసింది.

పది నిమిషాల తర్వాత సామాన్యంగా ఆడాళ్ళంతా సర్దుకునేవి తనూ సర్దుకుంటూ బైటికొచ్చి- రాని కన్నీళ్ళు తుడుచుకుంటూ వచ్చి, ఓ.కె.సక్కుబాయి పక్కన కూలబడింది.


"వాడు..వాడు నన్నసలు ఏమనుకుంటున్నాడే?" అంది బుసలుకొడుతూ.

"చెప్పే ఉంటాడు. లేకపోతే నీకెందుకంత కోపం వొస్తుందిలే.." అంది సక్కుబాయి శాడిస్ట్‌లా నవ్వుతూ.

"చాల్లే..వాడికి ఆ మాటనడానికి నోరెలా వొచ్చిందే? అసలు వాడికి..ఆ వెధవకి..నా ఈడు కూతురుండి ఉంటుంది" కసిగా అంది శ్రీలక్ష్మి.

"మరే..అతనికి మూడేళ్ళప్పుడే పెళ్ళయి, సృష్టి వైపరీత్యం వల్ల నాలుగేళ్ళకే పిల్లల్ని కనగలిగి ఉంటే తప్పకుండా నీ అంత కూతురు ఉండేది" పెట్రోల్ పోసాడు లింగమూర్తి. పొద్దుటి కడుపుమంట చాలావరకూ తగ్గిపోయింది యిప్పుడు.

"వాడికి ఆ మాట అనడానికి అంత ధైర్యం ఎలా వొచ్చుంటుంది?" తంగవేలు వైపు అనుమానంగా చూసింది శ్రీలక్ష్మి. అతనికి కడుపు ఉబ్బరమని..అతని నోట్లో ఆఖరికి నాలుక కూడా దాగదని ప్రతీతి.


కథా నిలయం
శ్రీకాకుళం

"చూడు శ్రీలక్ష్మి.. ఆఫీసు సీక్రెట్స్ అమ్ముకునే వీక్‌నెస్ నాకున్నమాట నిజమే కానీ, స్టాఫ్ సీక్రెట్స్ వీక్ చేసే గుణం నాలో లేదు. ఏ రహస్యాన్నైనా నా కడుపులో పెట్టుకుని కాపాడుతాను" అంటూ అప్రయత్నంగా బాన కడుపు నిమురుకున్నాడు తంగవేలు.


"ఇందులో విశేషం ఏముంది లక్ష్మి..ఈ ఆఫీసరు వెధవలు లంచాలు మెక్కేవారిని..మంచాలు ఎక్కేవారిని ఇట్టే పసిగట్టేస్తారు. అదీ కాదంటే..వెళ్ళిపోయే ఆఫీసరు..వొచ్చేవాడికి అందరి జాతకాలూ చెప్పి మరీ వెళతాడు. అది రివాజు" మొదటిసారి కల్పించుకుంటూ అన్నాడు ఏసుపాదం.

"అవునే లక్ష్మి. లేకపోతే పాత ఆఫీసరు పాండురంగం వచ్చిన మర్నాడే...మన ఏసుపాదంగారు, ఏసీబి

వాళ్ళకి భయపడి అండర్‌వేర్‌లో దాచుకున్న ఐదువేలు ఎలా రాబట్టాడు?" జూనియర్ అసిస్టెంట్ గిరికుమారి చిత్రంగా కళ్ళు తిప్పుతూ అంది.


"మరే..చార్జీ తీసుకున్న అరగంటకే, నిన్ను రూంలోకి పిలిపించుకుని, ఆపైన తలుపులు బిగించి డోన్ట్ డిస్టర్బ్ అన్నట్టు రెడ్‌లైట్ వేయడం మాత్రం ఎలా కుదురుతుంది" గిరికుమారి ఋణం తీర్చుకున్నాడు ఏసుపాదం.

నెలగడిచేసరికి అంతా అబ్బునాథం అంటేనే మండిపడసాగారు. ఎదురుపడి ఎదిరించే ధైర్యం లేక, అతని పీడ వొదిలించుకోడానికి ఏసిబి వాళ్ళతో చేతులు కలిపి..ఎందుకేనా మంచిదని అబ్బునాథం పతనానికి ఒకటికి రెండు గోతులు తవ్వారు.




## ప్రేమాలేదు దోమా లేదు

గ్లామరస్ స్టార్ ఫర్జానా- అల్లరి నరేష్‌తో కలిసి 'సీమశాస్త్రి', 'బొమ్మన బ్రదర్స్-చందన సిస్టర్స్'- ఈ రెండు సినిమాల్లో నటించింది. అందుకనేమో వీళ్లిద్దరూ ప్రేమించుకుంటున్నారు అనే టాక్ టాలీవుడ్‌లో గుప్పుమంది. దీంతో వెంటనే స్పందించింది ఫర్జానా. 'నరేష్ నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే. అంతే తప్ప మా మధ్య ఎలాంటి ప్రేమలూ లేవు. ఇదంతా కొంతమంది గిట్టనివాళ్లు చేస్తున్న ప్రచారమే' అని కొట్టిపారేసింది.



మొదటి ప్రయత్నంగా..కారణజన్ముడైన కరీముల్లా అనే ఓ ట్రాపింగ్ స్పెషలిస్ట్‌ని రంగంలోకి దించారు. పకడ్బందీగా అంటే పౌడరు చల్లిన నోట్లు, సీక్రెట్ కెమెరా..వగైరాలతో 'ఆపరేషన్ ఎర్రచేతులు' మొదలైంది.

పదివేల రూపాయల నోట్లకట్ట, అబ్బునాథానికి అందిస్తూ "మీరుకోరినట్టుగానే పదివేలు తెచ్చా సార్..లెక్కపెట్టుకోండి..నా పని ఇప్పుడైనా చేస్తారా" అంటూ పళ్ళికిలించాడు కరీముల్లా. అబ్బునాథం ఆ నోట్లకట్టవైపు చూడను కూడా చూడకుండా "బద్మాష్! ఎంత ధైర్యంరా నీకు..నాకే లంచం ఇస్తావా?" అని కోపంగా అరిచాడు.

ఓ నిమిషం అవాక్కయి తర్వాత తేరుకుని "మీకే కాదు సార్..మీ పైవాళ్ళకి..కిందివాళ్ళ..ఎవరికైనా ఇస్తాను సార్..పేదవాడ్ని..ఎలాగైనా ఈ డబ్బులు తీసుకోండి సార్. నా పని చెయ్యకపోయినా ఫరవాలేదు. లంచాన్ని మాత్రం కాదనకండి..తీసుకోకుండా మాత్రం నాకు అన్యాయం చేయకండి" అంటూ అబ్బునాథం కాళ్ళమీద పడి భోరున ఏడవసాగాడు.

బైటినుంచి ఇదంతా చూస్తున్న ఏ.సి.బి. ఇన్స్‌పెక్టర్లు, ఆఫీస్ స్టాఫ్ తెల్లబోయారు. ఎంత ప్రయత్నించినా అబ్బునాథం డబ్బుముట్టలేదు. కావాలంటే- అతని పని రెండుసార్లు ఫ్రీగా చేస్తానన్నాడు.

మర్నాడు పొట్లకాయలా ఉన్న ఓ వ్యక్తి కరీముల్లాని కలిసి..అతను, అబ్బునాథానికి లంచం ఇవ్వచూపిన ఉదంతం మొత్తం రికార్డ్ చేసిన సి.డీని ఇచ్చి..ఎదురు కేసు పెట్టకుండా ఉండటానికి యాభైవేలు చార్జ్‌గా వసూలు చేసి దాన్ని భద్రంగా అబ్బునాదానికి యిచ్చాడు. "మా స్టాఫ్‌ని అనుక్షణం బాగా ఫాలో చేసావ్..థాంక్స్ జేమ్స్" అని ఐదువేలు అతనికిచ్చి పంపించాడు అబ్బునాథం.

ఇది జరిగిన పదిరోజులకి, అబ్బునాదం అతని..దగ్గర బంధువుల ఇళ్ళపైనా ఏసిబి రైడ్ జరిగింది.

అబ్బునాథం తెలిగ్గా బైటపడ్డాడు. కానీ పాపం! అతని అక్కయ్య కుటుంబం సగం దివాళా తీసింది. అబ్బునాథం బావగారికి హార్ట్ ఎటాక్ వచ్చింది. అబ్బునాథం చాలా బాధపడ్డాడు. అతని స్టాఫ్ మాత్రం చాలా నిరుత్సాహపడ్డారు. పలకరింపుకని జేమ్స్‌వొచ్చి జరిగినదానికి నొచ్చుకుంటూ "నాకు మాట మాత్రం చెప్పినా ఇలా జరక్కుండా జాగ్రత్తపడేవాళ్ళం కద సార్" అన్నాడు. అబ్బునాథం అతని వైపుచూసి నిట్టూర్చి "జేమ్స్..ఏది జరిగినా మన మంచికే అనుకోవాలి..ఇప్పుడు ఈ రైడ్ జరగడం కూడా నాకు మేలే చేసింది కదయ్యా..మళ్ళీ ఇప్పట్లో ఏ.సి.బి. వాళ్ళు నా జోలికి రారు. మా అక్కయ్య, బావ నష్టపోయినా..నా కూతుర్ని వాళ్ళ ఇంటి కోడలిగా చేసుకోవడానికి సంతోషంగా ఒప్పుకున్నారు. నాకు ఇంకేం కావాలి. ఒక్కమాట జేమ్స్..మనం ఏమరుపాటుతో ఉన్నప్పుడు అవతలివాడు కొట్టే దెబ్బని కాచుకునేకన్నా..సర్వసన్నద్ధంగా ఉన్నప్పుడు ఆ దెబ్బని తప్పించుకోవడం తేలిక కదూ" అన్నాడు వేదాంతిలా.

జేమ్స్ అయోమయంగా చూసాడు.

"ఇంకా అర్థం కాలేదా? ఒన్ ఈజ్ ఈక్వల్‌టు = టు. ఒక్క దెబ్బకి రెండు పిట్టలు. ఏసీబీకి కంప్లైయింట్ ఇచ్చింది నేనే!" పగలబడి నవ్వసాగాడు అబ్బునాథం.